Regd. No. H. NK: 18.

12 పేజీలు 75 పైసలు

18-5-1984 శుక్రవారం



అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు.
సుగుణా
Phone: 5189 Res. 5858
M/s మూర్తి ఇంజనీరింగ్ కం.,
మనేవారుపేటరోడ్డు, నెల్లూరు-1.

జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 55 సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 20

రాజేశ్వరి స్టీల్స్
హోల్ సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్: రాశి సిమెంటు
పాతపోస్టాఫీసురోడ్ - శీలంపూటర్ ప్రక్కన
నెల్లూరు - 524 001
ఫోన్: Off. 3732-3737
మావద్ద కార్ స్టీల్స్, ఆంగ్లేరులు,
రౌండ్స్, సిమెంటు హోల్ సేల్ గా
సరసమైన ధరలకు లభించును.
వెంటనే సంప్రదించండి.

అల్లుడు చంద్రబాబుకు పార్టీ పెత్తనం?

ఎన్నటికన్నడు సంక్షోభిస్తున్న నూతన పరిణామాలు కారణంగా తెలుగుదేశం పార్టీలో ఇదివరకే నెలకొనివున్న అసంతృప్తి దావానలం వలె తీవ్రరూపం దాలుస్తున్నది. ముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్. వియ్యం...



'అల్లుడా రమ్మని....'

...కృత్య దోరణులను ఇంకా ఎక్కువ కాలం సహించకూడదని అసమ్మతి వర్గ శిబిరంలో వున్నవారు భావిస్తున్నారు. పార్టీ ఇదివరకే నాదెండ్ల అనుకూల ప్రత్యర్థివర్గాలుగా చీలిపోయివుండగా ఇప్పుడు మరికొన్ని కొత్త సమస్యలు తలెత్తినపై పార్టీని కుదిపివేసే ప్రమాదం కనపడుతున్నది. రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్ చేసినట్లు ఆరోపణలు వచ్చిన కొందరు సభ్యులపై చర్యతీసుకోవాలని ఆదేశించడం సందర్భంగా ముఖ్యమంత్రిపై తిరుగుబాటు ప్రకటించిన శ్రీ ముద్రగడ పద్మనాభంపై క్రమశిక్షణచర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి చూపుతున్న పట్టుదల పార్టీలో తీవ్రమైన అలజడి కలిగిస్తున్నది.

ముఖ్యమంత్రి మనస్తత్వాన్ని తె.దే. పార్టీలోని కొన్నివర్గాలవారు కొత్త దృష్టితో పోలుస్తున్నారు. ముఖ్యమంత్రి ఏదైనా ఎదుటివారికి నష్టం జరిగే పని తలపెడితే చేసి తీరుతారు. ఒకవేళ తాత్కాలికంగా ప్రతిబంధకాలు ఎదురైతే ఏదో ఒకరకంగా అవకాశం పూర్తిచేయకుండా ఆయన విశ్రమించరని వారు వ్యాఖ్యానిస్తున్నారు. రాజ్యసభ ఎన్నికలలో క్రాస్ ఓటింగ్ చేశారని అనుమానిస్తున్న సభ్యులపై కఠినచర్య తీసుకోవాలని మొదట్లో ఆయన అనుకున్నారు. అయితే ఎన్నికల కమిషన్ రాజ్యసభ ఎన్నికలను రద్దుచేస్తూ ఏమైనా చర్య తీసుకుంటుందేమోనన్న భయంతో క్రాస్ ఓటింగ్ చేసిన సభ్యు-

హైదరాబాదు లేఖ

లపై చర్యను ఆయన తాత్కాలికంగా విరమించారు. వారిపై చర్యతీసుకోవాలన్న యోచన ఆయనబుర్రను ఇప్పుడు మళ్ళీ తొలిచివేస్తున్నది. నాదెండ్ల వర్గంలోని ప్రముఖుడైన రాజా కన్నబాబుతోపాటు మింగుడుపడని నలుగురైదుగురు సభ్యులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఆయన భావిస్తున్నారు. ఆదేవిధంగా రైతునేతబోర్డు అధ్యక్షపదవికి రాజీనామా చేసి పదే పదే పత్రికలకు ఎక్కుతున్నందుకు ముద్రగడ పద్మనాభాన్ని కూడా సస్పెండ్ చేయాలని ఆయన అనుకొంటున్నట్లు తెలుస్తున్నది. ముఖ్యమంత్రి తనపైన ఎంతతొందరగా చర్య తీసుకుంటే తనకు మంచిదని ఇటు నాదెండ్లవర్గం అటు పద్మనాభం వర్గం వారు తొడగొట్టిచెప్తున్నారు.

ముఖ్యంగా శ్రీ పద్మనాభం సమస్య సరికొత్తరూపును సంతరించుకొని చివరకు కులసమస్యగా పరిణమించింది. ఈదెబ్బతో తెలుగుదేశంపార్టీలోని కాపు కులస్థులంతా ఏకమయ్యే పరిస్థితి ఏర్పడింది. పద్మనాభం వర్గాన్ని దువ్వేదానికి ఇటీవల హైదరాబాద్‌లో పురపాలకశాఖమంత్రి శ్రీ వై. రామకృష్ణుడు ఇంటిలో ఏర్పాటైన సమావేశం బెడిసికొట్టింది. ముఖ్యమంత్రి అనుకూలుడు, ఆయన కులస్థుడైన రాజమండ్రి శాసనసభ్యుడు బుచ్చయ్యచౌదరి ఆ సమావేశంలో పద్మనాభం వర్గాన్ని రెచ్చగొడుతూ మాట్లాడడంవల్ల అనుకున్న లక్ష్యం నెరవేరలేదని తెలుస్తున్నది. పద్మనాభంపై చర్యతీసుకుంటే ఆయనతోపాటు పార్టీనుంచి రాజీనామా చేయడానికి తూర్పుగోదావరిజిల్లాకు చెందిన 10 మంది కాపువర్గం శాసనసభ్యులు, పలువురు సమితి అధ్యక్షులు సిద్ధంగా వున్నారని తెలుస్తున్నది.

తూర్పుగోదావరిజిల్లాకు చెందిన సభ్యులు పద్మనాభం నాయకత్వంలో తిరుగుబాటు జెండా ఎగురవేయడానికి తెరవెనుక మరొక కారణంకూడా వుందని తెలుస్తున్నది. సహజంగా కాపుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఈ జిల్లాలో జిల్లాపరిషత్తు అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి తన కులస్థుడిని

—కొరవ 7 వ పేజీలో

★ క్రాస్‌ఓటింగ్ చేసిన నలుగురైదుగురు శాసనసభ్యుల్ని సస్పెండ్ చేస్తారా?

★ పద్మనాభం ఏకుమేకయ్యాడు; సస్పెండ్ చేయండి చూద్దాం అంటున్నాడు!

★ మంత్రివర్గ విస్తరణ వాయిదాకు పెద్దల్లుడే కారణమట!

హోటల్ నిర్మల (ఎ.సి.)

ఈమ్మిడియార్ షాపింగ్ కాంప్లెక్స్
(ఎల్.ఐ.సి. భవనం ఎదురుగా)
మౌంట్ రోడ్డు-మద్రాసు-600 002

అభివందన నందనాలు

తే 16-5-84 ది
మా "నిర్మల"
ప్రారంభోత్సవానికి
విచ్చేసిన మిత్రులకు
ఆశీస్సులందజేసిన ఆప్తులకు
సూచన లొసగిన
శ్రేయోభిలాషులకు
అందరికీ మా హృదయపూర్వక
అభివందన నందనాలు

—పి. ఈశ్వరరెడ్డి

మీ ఆదరమే
మా ఆనందం_
మీ ఆనందమే
మా ఆశయం

మండలాల ఏర్పాటుతో చాలామార్పులు జరగాలి!

జిల్లాలో మండలాలు : నివేదికలో సూచనలు

కావలి మండలం 46 రెవిన్యూ మండలాలుగా విభజిస్తూ కలెక్టరు చేసిన ప్రతిపాదనలు, ఏకాదాకారు ఎన్ని ఎన్ని మండలాలు, ఏమండలానికి ఏయే గ్రామాలు వగైరా వగైరాలన్నీ గతవారం వివరంగా అందజేశాము. ఇక ఈ మండలాలవిభజనకో అధికారుల అనుసరించిన విధానం, ఏ మార్గదర్శక సూత్రాలప్రకారం ఈవిధంగా జరిగిందీ, కొన్ని మండలాలు ఏర్పాటుకు సంబంధించి కలెక్టరు వివరణ ఈవారం వరిశీలించండి–

ఉదయగిరి, కోవూరు, ఆత్మకూరు, కావలి, ఆత్మకూరు, కందుకూరు, మార్కాపురం, గిద్దలూరు, దర్శి, కనిగిరి, పొదిలి, కొండపి, ఒంగోలు, చీరాల, పర్చూరు, అద్దంకి, పరుచూరు, బాపట్ల, రేపల్లె, వేమూరు, తెనాలి, తాడేపల్లి, మంగళగిరి, గుంటూరు, తాడికొండ, నరసరావుపేట, వినుకొండ, గురజాల, మాచర్ల, బాపట్ల, చిలకలూరిపేట, పొన్నూరు, రేపల్లె, తెనాలి, మంగళగిరి, తాడేపల్ల

జుగుప్సాకరం

కులతత్వం, కులాల కొట్లాట, ఇందుకు సంబంధించిన అపవాదులు, ఆరోపణలు, అలజడులు వింటుంటే చదువుతుంటే జుగుప్సకలుగుతున్నది. రోజురోజుకు ఈ రోగమింత పెరిగింది, విశాలవ్యాపమయింది కావలసింది, కుల మత ప్రాంత దేశ హద్దులు దాటి విశ్వ మానవ కావలసిందిపోయి మరిమరి సంకుచితులమై పోవడం, మరొక విధంగా చెప్పాలంటే మానవీయులమై పోవడం మానుకొంటే మనసు వికలమై పోతున్నది.

కులమత ప్రాంతీయ దురభిమానాలు ప్రబలడానికి రాజకీయవాదులే కారణమవడం నిర్వివాదం. రాజకీయంగా తాము బలపడడానికి, పదవులు పొందడానికి ఈ తత్వాలను రెచ్చగొట్టి, ప్రజలను మభ్యపరచి తమ స్వార్థం గడుపుకోవడం రాజకీయవాదులు ఏనాటినుండో అమలు జరుపుతున్న ప్రక్రియ. మనకు సంబంధించి స్వాతంత్ర్యానంతరం వున్నటి మద్రాసురాష్ట్రంలో రెండు మంత్రిత్వాల విషయంలో ఈ కుల ప్రసక్తి ఎక్కువగా వినబడేది. స్థానిక స్వపరిపాలనా కాలంలో నియమించబడే వుద్యోగులందరూ ఒక కులానికి చెందినవారని; వాళ్లలో నియమించబడే వారందరూ మరొక కులానికి చెందినవారని అవాడు గోలగావుండేది. గోల ఏమిటి అది వాస్తవం కూడా. రాజకీయంగా అభ్యర్థుల నిర్ణయంలో ప్రచారంలో కుల ప్రాధాన్యత వహిస్తూ వస్తున్నది. ఏ నియోజక వర్గంలో ఏకులస్థులు ఎక్కువమంది వున్నారో ఆకులస్థుణ్ణే అభ్యర్థిగా పెట్టడంతప్ప. కులం ఏదైనా అర్హతను పరిగణించడం జరగడంలేదు. మంత్రివర్గ నిర్మాణంలో కూడా కుల ప్రాంత ప్రాతినిధ్యం అమలులోకి వచ్చింది. ఒక్కమాటలో చెప్పాలంటే మనకు స్వాతంత్ర్యం ప్రసాదించిన వరాలు కులమత ప్రాంతీయ దురహంకార అసహనతత్వాలా అనిపిస్తున్నది.

అభ్యర్థుల నిర్ణయంలో, మంత్రి వర్గ నిర్మాణంలో అర్హతయిగా పరిగణన తీసుకోబడుతున్నా, గత రెండున్నర దశాబ్దంలో మన రాష్ట్రంలో ఈనాడు వినబడుతున్నంత కులతత్వం. కులవివాదం తేదేమో దనిపిస్తుంది. రాజకీయవాదుల మనసులో కాని, ప్రజల హృదయాలలో కాని కులాభిమానం లేకుండా పోయిందనకాదు; వారి ఆత్మలు పరిశుద్ధము పవిత్రము అయినవనికాదు; ఈనాడు న్నంత బహిరంగంగా కులాలకు సంబంధించిన వివాదం ఎప్పుడూ లేదు. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఎన్నో మంత్రివర్గాలొచ్చాయి, బ్రాహ్మలు మొదలు హరిజనుల వరకు ముఖ్యమంత్రులయ్యారు; ఎక్కువగా రెడ్లకులస్థులే ఉన్నందేశారు. అప్పుడు అంతరాంతరాలలో, గోప్యంగా రహస్యంగా కులాభిమానాలు పనిచేసివుండే వుండవచ్చు; కాని ఇంత గగ్గోలు ఏనాడూలేదు. ఏనాడూలేని అతిశయం ఈనాడు ఎందుకు ప్రకోపించింది? కులతత్వ వీరంగా వివాదాస్పదంకావడానికి ఈనాడు ఎందుకు వుత్పన్నమయ్యాయి? ఆరు కోట్ల తెలుగు సోదరులు రాగద్వేష రహితంగా, ప్రశాంతంగా ఆలోచించవలసిన ప్రశ్నలివి.

సాధారణంగా కులాభిమానాలు

బయటపడేది రాజకీయాలలో ప్రభుత్వోద్యోగులలో, ఇప్పుడు ఈరెండు రంగాలలోనూ కులతత్వం విస్తరిల్లి యం లేకుండా విహారం చేస్తున్నది ప్రతిఒక్కరి నోటా వినబడుతున్నది. ఆంధ్ర వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల నియామకానికిసైతం కులపిచ్చ తగులుకోవడం కుల ప్రాతిపదికగా ఆందోళనలు, ఆరోపణలు ప్రత్యారోపణలు, వాగ్వివాదాలు జరగడం చూస్తుంటే ఛీ అనిపిస్తున్నది. ఈ కులవివాదానికి శాస్త్రాంగమూత్రాలు, వ్యాయశాస్త్రాలు అలంబనమవుతున్నవి. వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఆచార్య జి.ఎన్. రెడ్డి నియామకాన్ని రాష్ట్రమంత్రి వర్గమే నిషేధించింది, తెలుగు యూనివర్సిటీలని, తెలుగుకు ప్రోత్సాహమని, తెలుగుల ఆత్మాభిమానమని అనుక్షణం ఎలుగెత్తిచాటే ముఖ్యమంత్రి ఒక తెలుగు ఆచార్యుని నియామకాన్ని హర్షించలేకపోగా, ఆమోదించలేకపోగా, దాన్నొక సమస్యనుచేసి వీధికెక్కించారంటే ఏమనుకోవాలి? యూనివర్సిటీ ఆయన దేశప్రముఖులే సరికాదనలేరని పేలాడిమంచి ఇంటికిపంపి వారి పునరుద్ధరించిన ముఖ్యమంత్రి, ఎప్పుడో రిటైరై కృష్ణారామాఅంటూకాలక్షేపంచేస్తున్న, విద్యారంగానికి ఏవిధమైన సంబంధంలేని శ్రీ బి. జె. నాయుడు నియామకంపట్ల ఆసక్తి వహించడం చూడదాన్ని ఏవిధంగా భావించాలి? చట్టవిరుద్ధమని తెలిసి కూడా ఛాన్సలర్‌గా గవర్నరు చేసిన నియామకం చట్టవిహితమే అవుతుంది. అటువంటి దాన్ని వివాదాస్పదం చేయడమేమిటి? ఆ నియామకాన్ని గజిట్ లో ప్రకటించకుండా నిరోధించడమేమిటి?

ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడుగా నియమించబడిన శ్రీ కె. రామకృష్ణరావు నియామకం మామూలుగా జరిగిందా, అది సర్వజన మోదయుతంగా వుందా అంటే అదీ లేదు; ఆతను పద్నాలుగేండ్లనుండి మనదేశంలోనేలేడు; అమెరికా పౌరసత్వాన్ని స్వీకరించి ఆదేశంలోనే స్థిరనివాసం ఏర్పరచుకొని వుంటున్నారు. వైస్‌ఛాన్సలర్ అభ్యర్థుల జాబితాలో ఆయనది మొదటిపేరుకూడా కాదు, రెండవది, ఆనియామకం ప్రజామోదాన్ని పొందలేదు; విద్యావేత్తల అభిప్రాయం కూడా ... రెడ్డికి అనుకూలం. తిరుపతి నియామకాన్ని వ్యతిరేకిస్తున్నది తెలుగుదేశం రాజకీయ వాదులైతే, ఆంధ్రా యూనివర్సిటీ నియామకాన్ని నిరసిస్తున్నది పార్టీ, కుల, వర్గాలకు అతీతులైన విద్యావేత్తలు. ఇంత వ్యతిరేకత వున్నా రామకృష్ణరావు నియామకం మాత్రం గజిట్‌లో ప్రకటించబడింది.

ప్రభుత్వమూ, ప్రభుత్వపార్టీ ప్రదర్శిస్తున్న ఈ ప్రతికూల అనుకూల వైఖరులకు కారణం రాజ్యాంగ బద్ధమైన హక్కులు అధికారాలని ప్రజలు భావించలేకున్నారు; ఇందులో కులాభిమానం దాగివున్నదని వారు అనుమానిస్తున్నారు. ప్రభుత్వం చుట్టూ ఒకకులంవారు చేరుతుండి; దానికి వ్యతిరేకంగా ఇంకోకులంవారు సంఘటిత పడుతున్నారనే అభిప్రాయం బోటుచేసుకుంటున్నది. ఈ విధంగా రెండు అగ్రవర్ణాలవారు ఆధిక్యతకొరకు పోటీపడితే, ఈ పరిస్థితి అధికసంఖ్యాకులైన బలహీనవర్గాలవారిలో ఎటువంటి ఆలోచనలను వికారాలను రేకెత్తిస్తుందో ననే భయసందేహాలు కలుగక పోవడంలేదు.

ఏమైనా రాష్ట్రంలో కులతత్వంతో కలుషితమైపోతున్న రాజకీయ వాతావరణం జుగుప్సను మనస్తాపాన్ని కలిగిస్తున్నది. ఈ చెడుపోకడ అరికట్టబడకపోతే అనర్థం తప్పదు.

అమెరికనాంధ్రుడా ఆంధ్రవిశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు!

ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా నియమించబడిన డాక్టర్ రామకృష్ణరావు పదిహేనేండ్లకిందట్నే స్వదేశంవదిలి అమెరికావెళ్లిపోవడమేకాక భారతపౌరసత్వాన్ని కూడావదులు కొని అమెరికన్ పౌరుడైనవాడు ఆంధ్రభిమానం పరవళ్లు ప్రవహిస్తున్న మన ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు గారు ఇట్లాంటి అమెరికనాంధ్రుణ్ణెంచి వరించి ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడుగా తెచ్చారంటే అదిఏఅభిమానమో తెలుస్తూనే ఉంది.

రామకృష్ణారావుగారి నియామకం ఆంధ్రవిశ్వవిద్యాలయ శ్రేయస్సుకు భంగకరం; ఆంధ్రప్రజల అభీష్టానికి వ్యతిరేకం; ఆంధ్రజాతి అభిమానానికి గొడ్డలిపెట్టు. ఆయన ఆంధ్రుడుకాదు, భారతీయుడూకాదు, పౌరసత్వానికే తిలోదకాలిచ్చిన పెద్దమనిషిని పిల్చుకొచ్చి వట్టం కట్టాల్సినంతటి అవసరమేమీలేదు, ఆంధ్రవిశ్వవిద్యాలయానికి వైస్‌ఛాన్సలర్ కాదగిన అర్హతలు కలిగినవారికి ఈ ఆంధ్రదేశం గొడ్డుపోలేదు. ఈ నిర్ణయం మార్చుకొనకపోతే, ఈ ప్రభుత్వం మంటగలువనుంది.

—భారతీయుడు

జనవాణి

ఇదేమి ఎగ్జిబిషన్?

అఖిలభారత పారిశ్రామిక సాంస్కృతిక ప్రదర్శనపేర నెల్లూరు పోలీస్ గ్రౌండ్‌లో జరుగుతున్నది వట్టిమోసం తప్ప మరేమీకాదు, మొదట పదిరోజుల కిందట వెళ్లాము. పదిహేను అంగళ్లు కంటే ఎక్కువలేవు. చెరకుతినటంకోసం వెళ్తే చెరకులేదన్నారు. జెయింట్ వీల్ వాళ్లు వరిచూడనేవరికే పుణ్యకాలం దాటింది. ఇక సాంస్కృతిక కార్యక్రమాలు– ఇవాళ మేజిక్ షో వారి కార్యక్రమమన్నారు; స్టేజిక్కెనరికి రాత్రి 9 గంటలయింది.

మళ్లీ 12 తేది వెళ్తే ప్రవేశరుసుం ఒక్కరూపాయికి పెంచారు, ఎందుకయ్యా అంటే గొప్పనాటకం వుందన్నారు. రాత్రి 8దాకా నాటకంప్రారంభం కాలేదు ఇకపోతే, ఫోటోలుతీస్తున్నారు. గంటలో ఋషా...ని ప్రచారం, మూడుగంటలైనా గంటైనా చాలమంది తిరుగుతున్నారు. దీనికి అనుమతియిచ్చింది ఎవ్వరు ప్రజల్ని...

కోదాపివేనా? అధికారాలు విచారించాలి?

నెల్లూరు– ఎం. వి. ఎల్ మృదల

అన్న సంఘం ఏమైంది?

ఇటీవల నెల్లూరులో బాగా ప్రసిద్ధి చెందిన ఒక హోటలుకు వెళ్ళాను హోటల్ లోపల రెండుబోర్డులున్నాయి. ఒకటి గవర్నమెంటు బోర్డు, రెండోది హోటల్ బోర్డు, నవ్వార్ వచ్చి గవర్నమెంటు బోర్డుకోసి ఇడ్లీ, మెదువడ, ఉప్మా, పొదాలొకె చేవన్నారు; స్పెషల్ సాదా, చపాతి, పెసరట్టుమాత్రం ఉన్నాయన్నారు, గవర్నమెంటు బోర్డులో

—కొరవ ? పేటలో

Doberman Puppies

పెడిగ్రీ డోబర్‌మన్ కుక్క పిల్లలు అమ్మకమునకుగలవు. ప్యూర్ బ్రీడ్, కావలసినవారు ఈక్రింది చిరునామాలో సంప్రదించవలెను.

అడ్రసు :

వల్లపురెడ్డి వెంకటకృష్ణారెడ్డి

పులింపగరు

బాలాజీనగరు ఎక్స్‌టెన్షను – నెల్లూరు, ఫోన్ : 4881

లక్ష్మీసరస్వతి ట్యుటోరియల్స్

కాపువీధి – నెల్లూరు.

(బాలు ఎంపోరియమ్స్ ప్రక్కవీధిలో)

B.Ed.

ఎంట్రెన్స్ కోచింగ్ సెంటర్

అనుభవము కలిగిన విద్యాశాఖల అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడును

B. A., B. Sc., & B. Com.,

మూడవ సంవత్సరం పరీక్షలు వ్రాసినవారు కూడా అర్హులు

వేలం ప్రకటన

E. P. No. 138/83-84. on the file of the

D. R. S. B. I., Nellore (Town)

Vavveru Co-op. Rural Bank Ltd., K. 70, Bushireddipalem. -Decree Holder

Jakka Ramachandra Reddy, S/o. Venkatakrishna Reddy, Kalayakagollu -Judgement Debtor

క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై నెంబరు డిక్రీ రాబడికొరకుగాను 30-5-84 తేదిన ఉదయం 11 గంటలకు వవ్వేరు కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంకి ఆఫీసు, బుచ్చిరెడ్డిపాలెం లో వేలాపీనమూలకు వేలము వేయుదురు. వేలములో పాల్గొనదలచినవారు, వేలాపీనరు షరతులు లోబడి వేలములో పాల్గొని పాడుకోవలసినది.

షెడ్యూలు : నెల్లూరు జిల్లా, కోవూరు తాలూకా, కాకయకాగొల్లు గ్రామము-

P. No.	S. No.	విస్తీర్ణం	అనుభవం
54	137-A	4.92	2.46
	137-B	0.32	0.16

హద్దులు; తూ, జక్కా బలరామిరెడ్డి భూమి, ద. వ. ఉంటోటం సుబ్బానాయ్య భూమి, ఉ. కాలువ.

P. No.	S. No.	విస్తీర్ణం	అనుభవం
6	148	2.44	1.80

హద్దులు; తూ, జక్కా బలరామిరెడ్డిభూమి, ద. కాలువ, ప. Sk. పీరా సాహెబ్, ఉ నెల్లూరు సుబ్బారెడ్డిభూమి.

E. C. వివరము : 7-11-67 to 8-11-83 వరకు ఏలాంటి బదలాయింపు లేవు.

– సెక్రెటరి,

వవ్వేరు కో-ఆప, రూరల్ బ్యాంకు, బుచ్చిరెడ్డిపాలెం.

కోర్టుల్లో అపరిష్కృతంగా 17వేల కేసులున్నాయి!

నమ్మండి నమ్మకపోండిగాని, అసలు సంగతి మాత్రం ఇది–

మనజిల్లాలో ఇప్పుడు–అంటే 1984 మార్చి నెలాఖరునాటికి, మొత్తం న్యాయస్థానాలన్నిట్లో కలిపి, చిన్నాపెద్ద కేసులన్నీ కలిపి చెరిపి, అపరిష్కృతంగా ఉన్నవాటిసంఖ్య 17869. ఇందులో అత్యధికభాగాన్ని పరిష్కరించవలసినవేనంటే అంత నమ్మశక్యం కావటంలేదు. అనుకుంటున్నంత మాత్రాన ఆశ్చర్యపడాల్సిందేమీ లేదు. ఎందుకంటే వీటిలో అంతే పాతవి అధికశాతం ఉన్నాయి.

మరికాస్త ఓపిగ్గా ఈ అంకెల సంకలనంలోకి దిగితే, ఇంకొన్ని వివరాలు బయటపడ్డాయి. ఈమొత్తం 17 869 కేసుల్లో సివిల్ కేసులు 11,550 కాగా క్రిమినల్ కేసులు 6319.

ఇంకా వివరాలలోకి పోదాం. జిల్లాలోని పెద్దకోర్టుల్లో– అంటే జిల్లా కోర్టులు, సబ్‌కోర్టులలో– అపరిష్కృతంగా ఉన్న ఒరిజినల్‌దావాలు– ఇక్కడ కొత్త న్యాయస్థాన పరిభాష వాడాల్సి వస్తోంది తప్పదు– 572కాగా మున్సిఫ్ కోర్టుల్లోఉన్న ఒరిజినల్ దావాలసంఖ్య 1139.

ఒకపోతే స్మాల్‌కాజ్ దావాలంటారు. కోర్టువ్యవహారాలలో మామూలుగా కనబడుతుంటాయి– అవి మొత్తం 322 కేసులు ఎటూ తెగకుండా కోర్టుల్లో పడివున్నాయి. అంతేకాదు; సివిల్ అప్పీళ్ళు 408. సివిల్ మిస్సలేనియస్ అప్పీళ్ళు వందల పెండింగ్ ఉన్నాయి.

జిల్లాలో పెండింగ్ కేసులు

ఒక ఎగ్జిక్యూషన్ పిటిషన్లు– అసలు దరఖాస్తులని కొందరు అంటారు అని పెద్దకోర్టుల్లో 16261, చిన్న కోర్టుల్లో 602; మిసిలేనియస్ అప్లికేషన్లు పెద్ద కోర్టుల్లో 1621, చిన్నకోర్టుల్లో 3188; ఒరిజినల్ పిటిషన్లు పెద్దకోర్టుల్లో 1103, చిన్నకోర్టుల్లో 118; దాదాగ యిళ్ళకు సంబంధించిన వ్యాజ్యాలు. రెంట్ కంట్రోల్ పిటిషన్లు 243; కోఆపరేటివ్ ట్రైబ్యునల్ అప్పీళ్ళు ఐదు; ఆంధ్రా సెస్సీ కేసులు 408. ఇవన్నీ కలిసి మొత్తం 11,550 దాకా ఉన్నాయి. దీనికి ఒక విధంగా ఈ అసలు దరఖాస్తులు మిసిలేనియస్ పిటిషన్లు వగైరాల వల్లనే పెద్ద దావాలు ఒరిజినల్ దావాలు అపరిష్కృతంగా ఉండిపోవల్సి వస్తోంది: ఈపిటిషన్లవిచారణతోనే కోర్టు వ్యవధి చాలా వరకు సరిపోతుంటుంది.

–ఇక క్రిమినల్ కేసుల విషయానికొస్తే ఒకపరిష్కారంకాకుండా వున్న క్రిమినల్ కేసులెంటారా? అవి తక్కువగా ఏమీ లేవు మొత్తం 43 సెషన్స్‌కేసులు పెండింగ్‌లో వున్నాయి. క్యాలెండర్ కేసులు 4463; సమ్మరీ ట్రయల్ కేసులు 1313 అపరిష్కృతంగా వున్నాయి.

మరి ఇన్నికేసులు కోర్టుల్లో నానుతున్నాయంటే, వాటికి సంబంధించి ఎన్ని వేలమంది కోర్టుచుట్టూ తిరుగుతూ డబ్బు సమయం వెచ్చిస్తున్నారో మనం ఊహించుకోవల్సిందే.

కుప్పతెప్పలుగా పెరిగిపోతున్న ఈ కేసులను పరిష్కరించడానికి ఇప్పుడున్న కోర్టులు చాలవు. కనీసం ఒక అడిషనల్ జిల్లాకోర్టు, రెండు సబ్

–కొనసాగింపు 10 పేజీలో

అంతులేని ఈ ఆడంబరాలు ఈ హోదాలు ఎందుకు?

చైత్రము వైశాఖము మార్గశిరము అన్నట్టు. ఈ మేనెలకు 'కల్యాణము' అంటే బాగు ఉంటేమో! ఎన్నిపెళ్ళిళ్ళు, ఎన్నిపెళ్ళిళ్ళు! నెలంతా మంగళవాద్య సమ్మేళనమే! 3 తేదీ నాటోలు మొదలయ్యాయి పెళ్ళిముహూర్తాలు.... మూడు వారాలు విరామం లేకుండా జరిగాయి.

పెళ్ళిళ్ళపురాణం ప్రారంభించేముందు ఒక్కమాట. ఇటీవల పెళ్ళిళ్ళలో అత్యాటాప ఆడంబరాలు చూస్తుంటే మనం ఎక్కడికి పోతున్నామా, ఎటువంటి విలువల్ని కాపాడుతూ వృద్ధిచేస్తున్నామా అనిపిస్తుంది. లేనిపోని ఆడంబరాలు; ఎందుకూకొరగాని ఆర్భాటాలు! పెళ్ళి ఒక సామాజిక కార్యక్రమమే అయినా, అదొక కౌటుంబిక విషయంకూడా! ఆ దృష్టిపోయి పెళ్ళి ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. గొప్ప ప్రదర్శించుకునే ఒక సమావేశంగా తయారైంది. ఎగ్జిబిషనిజం ఎక్కువైపోయింది. నిరాడంబరంగా ఆప్యాయంగా ఆదరంగా జరగాల్సిన పెళ్ళిళ్ళు, అందుకు సరిగ్గా విరుద్ధంగా జరుగుతున్నాయి.

ఈ ధోరణి ఏమవుతుందో, ఎక్కడికి తీసుకుపోతుందో. అర్థంకావటం లేదు. ఇంతకంటే ఎక్కువగా వ్యాఖ్యానించటం బాగుండదు. ఇక పెళ్ళిళ్ల తేదులవారీగా–

4 తేదీ:

తిరుమల కళ్యాణం

సుబ్బలక్ష్మి - శేషకుమార్

అమ్మాయి సుబ్బలక్ష్మి - కోవూరు తాలూకా నాగమాంబాపురం మాజీకరణం, పాతకాలపు విలువల్ని గౌరవించే సహృదయుడు శ్రీ కాళహస్తి లక్ష్మీకాంతశర్మ కుమార్తె. అబ్బాయి వెంకటశేషకుమార్. నెల్లూరు శ్రీ వేదము వెంకటరమణయ్య కుమారుడు. వీరి వివాహం తిరుమలలో జరిగింది.

9 తేదీ

కావలి కళ్యాణం

రాజేశ్వరీ భక్తవత్సల్

వధువు రాజేశ్వరి. కావలి శ్రీ కేతిరెడ్డి దశరధరామరెడ్డి కుమార్తె–ఇంకా వివరంగా చెప్పాలంటే, కావలి రాజకీయ చతుర్ముఖ పారాయణలో రాటు తేలిన ఆటగాడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ కలికి యానాదిరెడ్డి చెల్లెలికుమార్తె.

పెళ్లిళ్ల

వరుడు భక్తవత్సలరెడ్డి– మద్రాసు శ్రీ సోమిరెడ్డి జనార్దనరెడ్డి కుమారుడు, ఎం కామ్. ఎ.సి.ఎ. పట్టభద్రుడు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రొబేషనరీ ఆఫీసరు. వీరి కల్యాణం కావలిలో కలికి మల్లారెడ్డిభవనంలో జరిగింది.

తిరుపతి పెళ్ళిళ్ళు

వరూథినీ కృష్ణమూర్తి–

పెళ్ళికుమార్తె వరూథిని– మొన్న మొన్నటిదాకా మనకు జిల్లా పౌరసంబంధ శాఖాధికారిగా వుండి, ఇప్పుడు హైదరాబాద్‌లో సమాచారశాఖ అసిస్టెంట్ డైరెక్టరైన మంచిమిత్రుడు, ఉత్సాహవంతుడైన యువకుడు శ్రీ ఎం. చంద్రశేఖరయ్య చెల్లెలు– అంటే, ఒకనాటి ఇచ్ఛాపురం కాంగ్రెసు రాజకీయప్రముఖుడు స్వర్గీయ మోర్లయానాదయ్య కుమార్తె.

పెళ్ళికుమారుడు కృష్ణమూర్తి. కాళహస్తి శ్రీ భీమా జానకిరామయ్య కుమారుడు, యూనివర్శిటీలో ప్రథముడుగా వచ్చిన ఎం. ఎ. పట్టభద్రుడు. వీరిపెళ్ళి తిరుచానూరులో జరిగింది.

–కొనసాగింపు 11 వపేజీలో

ఆ చిరునవ్వు వెనక రహస్యం?

మంచి అలవాట్లు మరి! మహికో పరిశోధనలో రూపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచివి కొనండి—మహికో విత్తనాలు కొనండి.

ఉత్తమవిత్తనములు mahyco® విత్తనములు



త్వరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బూజు పట్టడం ఎదుర్కొనే mahyco® ఎమ్ బి ఎచ్-110 సంకర సజ్జలు

విశ్వవ్యాప్తమైన ప్రత్తి పంటకోసం mahyco® ఎమ్ సి ఎచ్-1 ఎమ్ సి ఎచ్-11 సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం mahyco® ఎమ్ ఎమ్ ఎచ్-1 సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం mahyco® ఎమ్ ఎస్ ఎచ్-33 ఎమ్ ఎస్ ఎచ్-37 సంకర జొన్నలు.



మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 27,
సర్దార్ పటేల్ మార్గ్, జాల్నా-431 203

TOM & BAY-8001-TEL

మంచి ఎరువులకోసం ఎదురుచూస్తున్నారా?


మద్రాస్ ఫర్టిలైజర్స్‌వారి సౌజన్యంతో తాజాఎరువులు, పురుగుల మందులు రైతుసోదరులకు సక్రమమైనధరలకు అందజేయుటకు త్వరలో ప్రారంభిస్తున్నాము

పంట్రంగి ఫర్టిలైజర్స్
(కనకమహల్ ప్రక్కన)
మద్రాసుపేట సెంటరు - నెల్లూరు-1

ప్రొప్రయిటర్ : జయకుమార్ బి. ఎస్‌సి (అగ్రికల్చర్)

రైతుసోదరులకు వ్యవసాయపరంగా సలహాలు ఇవ్వెదము

PHILIPS



రెండు బ్యాండ్ల 'జవాన్' రేడియో

ఆథరైజుడు డీలరు :

సాయినాథ్ అండ్ కంపెని

ESTD. 1939 నెల్లూరు ఫోన్ : 5078

అసలీ మండలాల ఏర్పాటు జరిగేదేనా?

జిల్లాలో మండలాలను నెలకొల్పడానికి కలెక్టరు ప్రతిపాదనల వివరం గతవారం ఇచ్చాము, అవి తుది నిర్ణయంకాదు, శాసనసభ్యుల అధికారుల అభిప్రాయాలను స్వీకరిస్తూ, ప్రభుత్వం వాటికి తుదిరూపం ఇస్తాయి.

కలెక్టరుగారిచ్చిన ప్రభుత్వానికి ప్రతిపాదనలు రోజు రాంతాలంమైనట్లుంది; వాటి వివరాలు నెల్లూరుకో కొన్ని ప్రముఖ్యంలేవిని రొరకలేదు కలెక్టరుగారు అంతరహస్యంగా వుంచగలిగారు. కాని హైదరాబాదునుంచి ఆ ప్రతిపాదనల కాపీలు తారాకంగా లభ్యమైనట్లుంది. అందరికీ కాదు తెలుగుదేశం శాసనసభ్యుల కొందరికి మంత్రిగారే స్వయంగా ఇచ్చి వాటిని పరిశీలించి అందులో జరగవలసిన మార్పుచేర్పులను సూచించమన్నారట. మరి కొందరు శాసనసభ్యులు ఇతర మార్గాల్లో సంపాదించుకున్నట్లున్నారు. ఇంతకూ ఇక్కడకాని అక్కడకాని దొరకనిది కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ. లకే.

కొన్ని మండలాలలో కొన్ని గ్రామాలను వెంబంధించి సర్దుబాట్లు అవసరమనేది దాదాపు అందరిచి ప్రతిపక్ష అభిప్రాయపడుతున్నారు. మండలాల సంఖ్యకూడా కొన్ని తాలూకాలలో ఎక్కువగా కొన్నిచోట్ల తక్కువగా వున్నాయని చెబుతున్నారు. ఇవే అయితే సర్దుబాటు కష్టమేమీకాదని అభిప్రాయ పడుతున్నారు. కాని రాజకీయవాదుల ప్రవేశిస్తే, వారి అభిప్రాయం ప్రకారం మార్పులు జరిగితే, అందునా అధికారపార్టీ అభీష్టం ప్రకారం జరిగితే

ఆది గందరగోళానికి గురికాక తప్పదేమో నని భయసందేహాలు వెలిబుస్తున్నారు. అసలు మండలాల ఏర్పాటుకే నే ప్రజల్లో తీవ్రమైన అలజడిగావుంది. కొత్తతాలూకాలే ఇంకా కుదురుకోలేదు; అవేగ్రామాలను అధికార్యానికి గురి చేశాయి, ఇక ఇవి ఏగతిపట్టించబోతాయో నని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజల అభిప్రాయం ఈవిధంగావుంటే, జిల్లాలోని ఒక సీనియర్ రాజకీయవాది తనఅభిప్రాయాన్ని వెలిబుస్తూ, మండలాల ఏర్పాటువుంటే గందరగోళంపాలు కాకుండావుండాలంటే,లోపాలున్నా, కలెక్టరు ప్రతిపాదనను యథాతథంగా ఆమోదించడం మేలు అంటాడు. మరలా రాజకీయవాదుల జోక్యంఅంటే అన్యాయంకు అస్కారమేనని అయనన్నాడు, అనుభవసరు శాయన.

ఇది ఇట్లావుంటే హైదరాబాదు రాజకీయవర్గాలలో ద్యోతకమవుతున్న అభిప్రాయం_వివరకు ఏ కారణంచేతనైనా ఈ మండలాల

> రాజకీయ హాదుల
> చేతుల్లోపడి
> ఇవి ఏరూపం
> హొందబోతాయో!

ఏర్పాటు కొనసాగబోదు అని అనుకొంటున్నారు. మండలాల విభజనకు సంబంధించి భేదాభిప్రాయాలు, పరిపాలనా సమస్యలు పునరాలోచన, కోర్టులప్రమేయం అర్థింపబడడం వగైరా ఏ కారణం చేతనైనా మండలాల ఏర్పాటు కొండంత రాగం కావచ్చునని వూహిస్తున్నారు. ఈమాటలు వ్రాస్తుంటే ఎవరో తుమ్మారు. తథాస్తు అన్నట్లుగా

కొన్ని మండలకేంద్రాలు, అసలు మండలాలలో చేర్చబడిన కొన్ని గ్రామాలు అధికారపార్టీలోనే తీవ్రమైన వివాదానికి దారితీయబోతవచ్చునని కొందరి అభిప్రాయాలు వింటుంటే అనిపిస్తున్నది మండలాల ఏర్పాటులో అధికార్లు ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శక సూత్రాలను, జిల్లాపటాన్ని ఆధారం చేసుకొన్నట్లుంది కాని, ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకున్నట్లులేదు. అందువల్లనే అసంతృప్తి, అలజడి సర్వత్రా కనపడుతున్నాయి. ప్రజలతో సంబంధం లేకుండా ఆఫీసుల్లో అధికార్లు చేయడంచే వసుంకొన్ని అవాస్తవికంగా, అసంభవంగాను, ఒక్కోసారి అస్తవ్యస్తంగా కూడా వుంటుంటాయి. తప్పులు అది వారి తప్పుకూడా అవలేము

మార్గదర్శక సూత్రాలను మక్కీకి మక్కీ అమలుపరచే అధికార్ల మనస్తత్వానికి ఒకచిన్న ఉదాహరణచూడండి. ఇందుకూరుపేటతాలూకాలో ముత్తుకూరు రోడ్డునుంచి చిల్లకూరు మండలం వేరు చేసి కలిపెంపాలెం; చివరికి పెనుబర్తి. ఇందులో మునుమున్న కలిపెంపాళాన్ని ముత్తుకూరు మండలంలోను పెనుబర్తిని నెల్లూరులోను చేర్చారు. అధికార్ల యాంత్రిక ప్రవృత్తివల్లనే ఈ విభజన జరిగింది. కలిపెంపాలెం రెవిన్యూ రికార్డుల్లో ప్రత్యేకగ్రామంగా లేదు; కాని పల్లి మజరాగా వుంది ఒకదానికొకటి మూడుమైళ్ళ దూరానవున్నాయి; ప్రత్యేకపంచాయతీలు. అయినా కాని పల్లిని ముత్తుకూరులో చేర్చుతున్నారు కాబట్టి, దాని మజరాగా కలిపెంపాళాన్ని కూడా ముత్తుకూరుకు కలిపారు. పెనుబర్తిని నెల్లూరులోచేర్చి, కలిపెంపాళాన్ని ముత్తుకూరుకు కలపడం ఎంత హాస్యాస్పదంగా వుంటుందో చూడండి! గ్రామాల

—కొతవ 7 పేజీలో

తాటిపర్తి ద్వేషాగ్నిలో దగ్ధమైంది!

పొదలకూరు తాలూకా తాటిపర్తిలో 12 తేదిమధ్యాహ్నం అగ్నిప్రమాదంలో సుమారు 35 ఇళ్ళు కాలిపోయాయి. ...

పొదలకూరు తాలూకా తాటిపర్తిలో 12 తేదిమధ్యాహ్నం అరుంధతీయులకు చెందిన దాదాపు వద్నాలుగిళ్ళు తగలబడిపోయాయి. వాటంతటవి ఏదో ప్రమాదవశాత్తు తగలబడడంకాదు; పనికట్టుకొని తగలబెట్టారు. ఎవరోకాదు; అపూరి పెద్దలే-అగ్రకులాలవారనబడే పెద్దమనుషులు చేసిన బుద్ధిమాలినపని ఇది. దాదాపు నాలుగువందలమంది రైతులు హరిజనవాడను చుట్టుముట్టి, ఇళ్ళలోవున్న వాళ్ళను బయటికిలాగి కొట్టి నానాభీభత్సంచేసి అంతటా కిరోసిన్ ఇళ్ళకు నిప్పంటించారట. ఐతే అగ్నికి వాయువు తోడుకాకపోవడంతో అది

వ్యాపించలేదు; పద్నాలుగిళ్ళతోనే సరిపెట్టుకొన్నది, అప్పటికే దాదాపు 50 బస్తాలధాన్యం, బదాకు సైకిళ్లు, ఇంకా గుడ్డాగోచీ- అంతా దగ్ధమైపోయాయి. నష్టం దాదాపు రు 60 వేలదాకా వుండవచ్చు.

ఈ చిచ్చు ఈనాటిదికాదు. పంచాయితీ ఎన్నికలనాటినుంచీ తాటిపర్తిలో రైతులకు, హరిజనులకుమధ్య కలతలు పర్షణలు ఉంటూనేవున్నాయి. అనంవారికి అనుకూలురుగా వుండే వెంకట్రామరెడ్డి, చెంచురామరెడ్డి వర్గానికి హరిజనుల మద్దతు ఉంది. పంచాయితీ ఎన్నికల్లో చెంచురామరెడ్డి వర్గం ఓడిపోయింది; పోలిరెడ్డి వర్గం గెలిచింది, అప్పట్నుంచి కక్షలు మరీ ఎక్కువయ్యాయట

మధ్యాహ్న భోజనసమయం ఒకకలహ

—కొతవ 7 పేజీలో

మెటాడోర్ వ్యాను అమ్మబడును

APN 960-1978 Model

21-5-1984 తేదీన మా ఆఫీసువద్ద as-it-is where-it-is condition లో వేలం వేయబడును. వివరములకు మాతో సంప్రదించండి.

నెల్లూరు ఫైనాన్స్ కార్పొరేషన్
అరవిందోనగర్, నెల్లూరు-524 003
ఫోన్ : 3270

ఉత్తరక్రియలు

మా తండ్రి
మన్నెమేల వెంకటశేషాద్రిరెడ్డిగారు
14-5-84 తేది సోమవారం 6.30 గం. స్వర్గస్థులైనారు.
వారి ఉత్తరక్రియలు
23-5-84 తేది బుధవారం నిలుపు
24-5-84 తేది గురువారం ఎత్తురేవు
ఇందుకూరుపేట తాలూకా నరసాపురంలో
మా స్వగృహమున జరుగును

మన్నెమేల రాజగోపాల్‌రెడ్డి
మన్నెమేల సాయిబాబురెడ్డి



ఉత్తరక్రియలు

ముకుందుల పాండురంగారావు
ప్రొప్రయిటర్: శ్రీ స్టార్ బార్ అండ్ రెస్టారెంట్

12-5-1984 తేది స్వర్గస్థులైనారు. వారి పవిత్రాత్మకు శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

వారి పెద్దకర్మ 24-5-84 తేది నెల్లూరు, లక్ష్మీపురములో స్వగృహమున జరుగును.

తల్లి : ముకుందల మోహనమ్మ
భార్య : ముకుందల కుసుమ
కుమారులు : సాయిరాం, జితేంద్రకుమార్, రాజేష్‌కుమార్.
తమ్ముళ్లు : ఆనందరావు, బాబూరావు, సుబ్రహ్మణ్యం, కృష్ణమూర్తి.
చెల్లెలు : జ్యోతి; బావ: జి. సుధాకరరావు.

Phones : 4644 / 5967



INFANT JESUS PUBLIC SCHOOL

NELLORE-524004

Admissions are open for the Academic Year 1984–85

For Classes **L. K. G. To VIII**

For Residential & Non Residential Students

LIMITED SEATS

FOR PROSPECTUS AND APPLICATIONS

Please Contact :

JOSEPHINA. A. M.A., M.ED

PRINCIPAL.

Estd: 1980. Phone: 5199

DR. SARVEPALLI RADHAKRISHNAN

COLLEGE OF COMMERCE

Jawaharlal Road (Near V. R. College)

NELLORE – 524 003

The Last Batch Starts From

25-5-1984 for

Bank Clerks

Reserve your seat to-day.

*

Coaching by University faculty for

APPSC Group II B

starts from 20-5-1984.

Two Batches only.

–P. KRISHNA MURTHY, M. COM., I.C.W.A.I., (INTER)

Director of Studies

సానుభూతి



మా పరిశ్రమహితుడు, సహృదయుడు

ఎం. పాండురంగారావు

(ప్రొప్రైటర్ : శ్రీహరి రర్ & రెస్టారెంట్)

12-5-84 తేది స్వర్గస్తులైనారు. వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలుపుచున్నాము.

నెల్లూరు — కె. రామిరెడ్డి –కుటుంబసభ్యులు

నెల్లూరు కబుర్లు

విహార్యకుడు

స్పీకర్

అసెంబ్లీ స్పీకర్ శ్రీ తంగి సత్యనారాయణ 20 తేది ఉదయం వచ్చి, 21 తేది ఉదయం వెళ్లారు. 20 తేది సాయంకాలం కళాన్యయ ఉత్తీర్ణోత్సవ సభలో పాల్గొనడంతప్ప కార్యక్రమాలేమీలేవు.

ఎండలు

ఎండంటే ఎండకాదు, పెనముమీద ఉన్నట్టుందికాని నేలమీద ఉన్నట్టులేదు, ఉదయం 10 గంటలకే నిప్పులుచెరుగుతూంది; సాయంకాలం ఐదు అయినా చల్లబడడంలేదు. ఈ వారంలో ఎంత ఎంతగా మిరిమిరాపిందో చూడండి—

10 తేది	100.4 డిగ్రీలు	
11	— 103.8	,,
12	— 106.4	,,
13	— 103.5	,,
14	— 106.7	,,
15	— 109.4	,,
16	— 108.0	,,
17	— 101.8	,,

వాతావరణం మారిపోతూంది. కాలమూ మారిపోతూంది ఇంకొన్నాళ్లకి రాత్రివేళల్లో ఆఫీసులువస్తైరాల వనిచేసి వగలు విశ్రాంతితీసుకోవల్సివస్తుందేమో!

పెంచలుకోన ప్రమాదం

పెంచలుకోన నరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో 12 తేది ఉదయం చీకొటిగవగిరి యిద్దరు చనిపోయారు, 1976 లో కట్టినకొట్టిఅట. దానివద్ద యాత్రికులు స్నానపానాదులు చేయడం పరిపాటి అట. ఆరోజుకూడా చాలమంది స్నానాలుచేస్తున్నారట; ఇంతలో వున్నట్టుండి కొట్టి కూలిందట. అంతే కె. లింగమ్మ (85), కొండమ్మ (25) అనే కరవకిల్లానాయుడు ఆ కొట్టిక్రింద వడి అక్కడికక్కడే ప్రాణాలువిడిచారు.

అధికారవర్గం

కాంగ్రెస్ (ఐ) డి.ఓ.గా ఎండి. అబ్దుల్గాని చేరారు, ఆయన నిన్న బాధ్యతలు స్వీకరించారు.

కోవూరుతాసిల్దారు శ్రీ టి. పార్థసారథిగూడూరుకు మారారు; గూడూరు తాసిల్దారు శ్రీ సి.హెచ్. రామారావును కావలికివేశారు. కావలి తాసిల్దారు శ్రీ ఎం. వెంకటసుబ్బయ్యను సేషనల్ సేపింగ్స్ స్పెషల్ తాసిల్దారుగా చేసి ఆయన స్థానంలో యాంటీ స్మగ్లింగ్ స్పెషల్ తాసిల్దారుగావున్న శ్రీ వెంకటసుబ్బయ్యను వేశారు. పొదలకూరు తాసిల్దారు శ్రీ బి. బ్రహ్మయ్యను యాంటీ స్మగ్లింగ్కువేసి, నేషనల్ సేపింగ్స్ స్పెషల్ తాసిల్దారుగా వున్న శ్రీ వి. రేపిర్ను పొదలకూరుకు వేశారు.

మద్రాసులో నిర్మల

ఇంది కొండారెడ్డి 'నిర్మల' అని నామకరణం చేసిననాటిమంచి, నెల్లూరియుంకాపేరు బాగా కలిసివచ్చినట్లుంది.

—కొరవ 7 పేజీలో

75 వేలందుర్వినియోగమైతే అడిగే దిక్కులేదా ?

లోకాయుక్తలు, ధర్మమహామాత్రలు, అన్నిటికిమించి అవినీతిపాలిట యమధర్మరాజైన ముఖ్యమంత్రి రామారావు.... ఇందరున్నా అవినీతి బరితెగించి ఆకాశానికి ఎగబ్రాకుతున్నదికాని నేలమీదకు రావడంలేదు.

సంవత్సరాలు దాటినా, క్రిందనుంచి పైవరకు అధికార్లందరికీ నోటిమాటతో కాకుండా, వ్రాతపూర్వకంగా తెలిసినా అవినీతికి పాల్పడిన వ్యక్తిమీద చింతాకంత చర్యకూడా తీసుకోబడకుండా ఆ ఉద్యోగి కాలర్ ఎత్తుకొని దర్జాగాఉద్యోగం చేస్తున్న దౌర్భాగ్య సంఘటనొకటి పాతదైనా కొత్తగా మాదృష్టికివచ్చింది.

పి. డబ్ల్యు. డి. ని ప్రజల ప్రధమశత్రువుగా కీర్తిశేషులు రాజాజీ కీర్తించారు. సర్వసమ్మతము అతిరపత్యమైన ఆమాట చాలపాతదైపోయింది. ఇప్పుడు కొత్తగా చెప్పుకోవాలంటే అభివృద్ధి కార్యక్రమాలపాలిటి శతాధికులు పంచాయితీరాజ్ శాఖలోని సూపర్ వైజర్లు, ఎక్కడైనా, ఎవరైనా దీనికిమినహాయింపువుంటే అలాంటివారిని దైవసమానులుగా భావించి నమస్కరించాలి. కాని అటువంటివారు దుర్భిణీవేసి వెతికినా కనపడరు. అభివృద్ధి కార్యక్రమాలు సకాలంలో అమలు జరపకపోవడానికి, అసలు పూర్తికాకపోవడానికి, నిధులలో అత్యధికభాగం గుటకాయస్వాహా కావడానికి మూలకారకులు ఈ పెద్దమనుషులే అనేది నిర్వివాదాంశం, ఈక్రింది సంఘటన చదివితే పై అభిప్రాయం ఎంత సమంజసమో తేలికే విదితమవుతుంది. ఒక బి.డి.ఓ. వ్యాఖ్యానించినట్లు ఈనాడు సమితుల్లో అధికారం బి.డి.ఓ.లు. సమితి అధ్యక్షులదికాదు సూపర్ వైజర్లది అనేమాట ఎంతనిజమో అనిపిస్తుంది, ఎవరికైనా ఎంతకైనా కొనగలిగినశక్తి సూపర్ వైజర్లకుంది, అభివృద్ధి కార్యక్రమాల్ని కొరుకునే ప్రతిఒక్కరికీ వారితో మొగమాటముంటుంది. అసలు అదెంత అని, పాడిందే పాటగాతిందా ఎల్లాపోయింది చెప్పండి?

1981-82 సంగతి. బుచ్చిరెడ్డిపాలెం సమితిలో ఎన్. ఆర్. ఇ. పి. క్రింద యివ్వబడిన 68 టన్నుల బియ్యంలో (ఉభయసాయంకుపైబడిన విలువగలది) అనాటి సూపర్ వైజర్ ఖర్చుతాగా పోను, షుమారు 75 వేల రూపాయలు ప్రసాద్ అనే సూపర్ వైజర్కు అప్పగించిపోయాడట ఆ మొత్తాన్ని ఆ ప్రసాద్గారు దిగమ్రింగి కూర్చున్నారు. ఆ విషయం సమితి అంతా గోలఅయింది; పై అధికార్లందరికి రిపోర్టులు పోయాయట. ఈ నాటివరకు అతనిమీద ఎటువంటిచర్యాలేదు; కనీసం దర్యాప్తుకూడాలేదు; అతను దర్జాగా సూపర్ వైజరుగా చెలామణీ అయిపోతున్నాడు.

ఏమిటీ ఘోరం? ఏమిటీ దిక్కుమాలినతనం? పై అధికార్లకు తెలియదా? కానవద్యులకు తెలియదా? ప్రతినిధులకు తెలియదా? తెలిసీ తెలియనట్లు వూరుకున్నారా? ఎవరి అండతో ఆ సూపర్ వైజరుకు అంతధైర్యంవచ్చింది? కలెక్టరుగారు దీనిపై తక్షణం చర్య తీసుకోగలరని ఆశిస్తాము, లోకాయుక్తకు సంబంధించిన విషయమైతే దానికి పంపడం వుచితంగా వుంటుంది.

ఈ కాలం

ఇల్లు కట్టాలంటే

ఎంత కష్టమో

ఎన్ని ఇబ్బందులో అందరికీ తెలిసిందే

సాంకేతికంగా-అందంగా

మీకులభించిన చోటులోనే

అన్నిసదుపాయాలతో

మీకు నచ్చేరీతిలో సాధ్యమైనంత చౌకలో

వాస్తుశాస్త్రరీత్యా

ఇల్లు కట్టివ్వడమే మా ప్రత్యేకత

మీఇంటి నిర్మాణ బాధ్యత

మాకు వదిలి మీరు నిశ్చింతగా వుండండి

అభిషేక్ అసోసియేట్స్

ఆర్కిటెక్ట్స్ అండ్ ఇంజనీయర్స్

సదానందనగర్ -జిల్లాకోర్టు ప్రక్కన

నెల్లూరు-524003

కాలమ్సుమీద చేసేకట్టుబడులు

Steel Design మా ప్రత్యేకత



...శాస్త్రి, పారిశ్రామిక సంబంధాలు వగైరాల్లో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పినందుకు మే డే ఉత్సవ సందర్భంగా విస్కో ఫ్యాక్టరీకి రాష్ట్ర ప్రభుత్వం మెరిట్ సర్టిఫికేట్ ఇచ్చింది. ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు నుండి సర్టిఫికేట్ అందుకొంటున్న ఫ్యాక్టరీ మేనేజరు వై. సంతోష్‌కుమార్‌రెడ్డి మధ్యనవున్నవారు విస్కో ఫ్యాక్టరీ పర్సనల్ మేనేజరు సుబ్బారావు.

జిల్లావార్తలు

(5 వ పేజీ తరువాయి)

కారణమైంది. నర్సాచ్ పండించిపెట్టే మేము తినం; మా కోటా మాకిచ్చేస్తే ప్రత్యేకంగా మా పిల్లకాయలకు వండించి పెడ్తాం అని హరిజనులు అంటూరట. కలెక్టరమ్మకూడా చెప్పుకొన్నారట. ఆమె నరే నని, ఆ హరిజనులకు ప్రత్యేకంగా కోటా ఇవ్వాల్సిందిగా ఉత్తర్వు చేసింది; ఐతే ఎలమల్లో అది అమలు కాకమునుపే రద్దయింది అంటారు.

అది ఒక కారణమనుకోండి. అసలు రెండు వర్గాలమధ్య వర్గగర్షి వేస్తే భగ్గుమనడానికి ఎప్పుడు తగిన ఆయుధాలు ఉన్నాయి. 12తేది ఉదయం హరిజనవాడ సమీపంలోవున్న బావికి మంచినీళ్ళకోసం ఊళ్లో ఆడవాళ్ళు వచ్చారట; అప్పుడు వాళ్ళకు హరిజన మహిళలకు మధ్య మాటా మాటా పెరిగినట్లుంది. అంతటితో రోషాలు ద్వేషాలు కట్టలు తెంచుకొని కత్తులు నూరుకున్నారట. ఆకోపం ఎంతవరకు పోయిందంటే, రైతులు, హరిజనుల ఇళ్ళలోదూరి కొట్టడమేకాక పసిబిడ్డల్ని బంతిని తన్ని విసిరేశారట. ఎంత దుర్మార్గమో, ఎంతటి విద్వేషమో చూడండి!

ఈసంఘటన జరిగినప్పుడు ఆర్.డి.ఓ. శ్రీ నాగేశ్వరరావు పొదలకూరులో ఉన్నారట. వార్త తెలియగానే ఆయన హుటాహుటిన రాత్రి వెళ్ళారుట...

అందువల్ల మధ్యలో ఆగకుండా పోయింది. అప్పటికి చాలా మందికి దెబ్బలు. ఎనిమిది మంది హరిజనులు నెల్లూరు పెద్దాసుపత్రిలో ఉన్నారు.

దీనికి సంబంధించి 15 తేది అగ్రవర్ణస్తులను అరెస్టు చేశారు. అరెస్టు అయినవాళ్ళు- హనుమరెడ్డి, పాపారు రవీంద్రరెడ్డి, ఎ. ఆ. దశరథరామరెడ్డి, లక్ష్మణరెడ్డి, సంగాని నారాయణరెడ్డి, అక్కెం వెంకటకృష్ణారెడ్డి ఇంకా కొందరు అరెస్టు కావచ్చునంటున్నారు.

కాలిపోయినవి పచ్చాలుగిచ్చే గనుక ఇదేమంత పెద్దసంఘటనగా కనబడకపోవచ్చు. కానీ దీని వెనుక ఎంత ద్వేషాగ్ని, ఎంత దౌర్జన్యం, ఎంత అనాగరిక ఆటవికత్వం ఉంది! ఈ చిచ్చు ఇంకా రగిలి యింకెన్నియిళ్ళ దగ్ధం చేస్తుందో తెలియదు. ప్రభుత్వం విశ్వాసితంగా నిర్ధాక్షిణ్యంగా చర్యతీసుకొనకపోతే ఈ 'అగ్రకులాల' నబడేవారి దౌర్జన్యంకు అంతూపొంతూ లేకుండాపోయే ప్రమాదం ఉంది.

దేవూరు మంచినీటి కటకట

ఆత్మకూరు తాలూకా దేవూరులో నెలరోజులనుంచి మంచినీటికి కటకటగా వుందని సర్పంచ్ శ్రీ సుబ్బరామనాయుడు చెప్తున్నారు. రెండు మైళ్ళు వెళ్ళి బొగ్గేరులో నీరు తెచ్చుకుంటున్నారట.

దేవూరు ఒక్కటే కాదు: ఆత్మకూరు తాలూకాలో చాలా గ్రామాలలో మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నట్టుంది.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

కాఫీపొడి, పక్కపొడి, హోటళ్ళు.... ఒకటేమిటి? నిర్మలాహాలుతప్ప అన్ని వ్యాపారాలు ఆ పేరుతో విజయవంతమవుతున్నాయి.

